సారుకు కారుపై ఇంటెలిజెన్స్ ఆరా

సూర్యాపేట, ఫిబ్రవరి 4 (నమస్తే తెలంగాణ) : పలు అక్రమాలకు పాల్పడి కేసులు నమోదైన మిల్లులకు ధాన్యం ఇచ్చిన అంశంపై ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు రంగంలోకి దిగి విచారణ చేపడుతున్నారు. సారుకు కారు.. సీఎంఆర్‌పై నోరెత్తరు అనే శీర్షికతో శనివారం నమస్తే తెలంగాణ దినపత్రికలో వచ్చిన వార్తపై ఇంటెలిజెన్స్ అధికారులు ఆరా తీసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. పూర్తిస్థాయి నివేదికను అందించాలన్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని అధికారులు హుటాహుటిన విచారణ చేపట్టి జిల్లాలో ఎన్ని మిల్లులపై కేసుల య్యాయి? వాటికి నిబంధనలకు విరుద్ధంగా ధాన్యం ఇచ్చింది వాస్తవమేనా? బ్యాంక్ గ్యారెంటీలు లేకుండా ధాన్యం ఎలా ఇచ్చారు? తదితర అంశాలపై విచారణ చేపడుతున్నట్లు సమాచారం. విచారణ సోమవారం కూడా కొనసాగనున్నట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉంటే నమస్తే పత్రికలో వచ్చిన వార్తను చూసిన పలువురు మిల్లర్లు సీఎంఆర్ అక్రమాలపై అధికారులకు ఫోన్ చేసి మరీ చెబుతుండడం గమనార్హం.

సీఎంఆర్ కేటాయింపులోనూ పక్షపాతం..

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని ఎఫ్‌సీఐ, సివిల్ సప్లై శాఖలకు కేటాయించడంలో జిల్లాలో అక్రమాలు చోటుచేసుకున్నాయి. అధికారులు పక్షపాతం చూపిస్తున్నారని పలువురు మిల్లర్లు ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధికారుల పరిధిలో ఉండే సివిల్ సప్లైకి నాణ్యత లేకుండా బియ్యం పెట్టి మామూళ్లు ముట్టజెప్పితే సదరు బియ్యాన్ని తీసుకుంటుండగా ఎఫ్‌సీఐ అధికారులు మాత్రం నిబంధనలను కఠినంగా అమలు చేస్తారని అంటున్నారు. వాస్తవానికి సివిల్ సప్లై, ఎఫ్‌సీఐకి ఎంతమేరకు బియ్యం ఇవ్వాలో అదే రీతిన అన్ని మిల్లులకు రెండు సంస్థలకు బియ్యం సేకరణకు టార్గెట్లు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఎవరు డబ్బులు ఎక్కువ ఇస్తే వారికే సులువుగా బియ్యం సేకరించే సివిల్ సప్లైకి కేటాయింపులు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సివిల్ సప్లైకి కేటాయించిన మిల్లులు జిల్లాలో 50 శాతం కూడా నిబంధనలు పాటించడం లేదంటున్నారు. జిల్లా లో రెండు సంస్థలకు బియ్యం టార్గెట్‌లో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయనే మిల్లర్స్ అసోసియేషన్‌లో చిచ్చురేగి రెండు గా చీలి నేడు రెండు అసోసియేషన్లు నడుస్తున్నట్లు చర్చ వినిపిస్తున్నది. నిబంధనల మేరకు విచారణ చేస్తే అధికారుల అక్రమాలు వెలుగులోకి వస్తాయని పలువురు మిల్లర్లు పేర్కొంటున్నారు.

చెస్ విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్

విద్యార్థుల మేధాశక్తి పెంపొందించేందుకు చెస్ దోహదం

● సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 4 : విద్యార్థుల మేధాశక్తిని పెంపొందించేందుకు చెస్ దోహదపడుతుందని సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ టోర్నమెంట్ (అండర్ 9, 11, 13, 15)బాల బాలికల పోటీల్లో విజేతలైన వారికి ఆయన మెడల్స్ మాట్లాడారు. చెస్‌లో ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడానికే ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఈ పోటీలకు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి సతీశ్‌కుమార్, ఆర్బిటర్స్ వీరప్రసాద్, రవి, జానయ్య, సభ్యులు కరుణాకర్, ఎం.సాయికుమార్, లింగారెడ్డి, మురళి, కవిత పాల్గొన్నారు.

విజేతలు వీరే : అండర్ 15 బాలికల విభాగంలో ప్రథమ కె.చిద్విలాసిని, ద్వితీయ వి.వర్షిణి, తృతీయ పి.మేఘన, బాలుర విభాగంలో ప్రథమ ఎస్.ప్రశాంత్, ద్వితీయ బి.హర్షిత్, తృతీయ ఎస్.కె.ఫర్హాన్, అండర్ 13 బాలురలో ప్రథమ ఎస్.వివేక్, ద్వితీయ ఆకాశ్‌వరుణ్, తృతీయ ఇ.అఖిలేశ్, అండర్ 9 బాలుర విభాగంలో ప్రథమ బి.శ్రీవాత్సవ్, ద్వితీయ బి.దీక్షిత్‌సింగ్‌నాయక్, తృతీయ బి.నిహాల్ చందన్ విజేతలుగా నిలిచారు.

సజావుగా గురుకుల ఇంటర్ ఫస్టియర్ ప్రవేశ పరీక్ష

నడిగూడెంలో ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్సీఓ అరుణకుమారి

నడిగూడెం, ఫిబ్రవరి 4 : మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశ పరీక్ష సజావుగా ముగిసింది. పరీక్షా కేంద్రాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా సమన్వయ అధికారి (ఆర్సీఓ) అరుణకుమారి పరిశీలించారు. నడిగూడెం గురుకుల పాఠశాలలో 500 మందికి గాను 482 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10,301 మంది పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, 9,920 మంది హాజరు కాగా 381 మంది గైర్హాజరు అయినట్లు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో 12 కేంద్రాల్లో ప్రవేశ పరీక్షకు 5,339 మందికి గాను 5,141 మంది హాజరైనట్లు చెప్పారు. అలాగే సూర్యాపేట జిల్లాలో 7 కేంద్రాల్లో 3,091 మందికి గాను 2,984 మంది, యాదాద్రి జిల్లాలో 6 కేంద్రాల్లో 1,871 మందికి గాను 1,795 మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. ఆమె వెంట చీఫ్ సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్ ధన విజయలక్ష్మి ఉన్నారు.

సజావుగా సీఓఈ సెట్ పరీక్ష

మఠంపల్లి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఓఈ సెట్ పరీక్ష సజావుగా జరిగింది. పరీక్ష నిర్వహణను డీఓ అనూరాధ, ప్రిన్సిపాల్ కె.మంజుల పర్యవేక్షించారు.

టీచర్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ కె.మంజుల, అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వెంకటేశ్వర్లు

మఠంపల్లి, ఫిబ్రవరి 4 : మఠంపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో టీచర్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రిన్సిపల్ కె.మంజుల, ఆ సంఘం అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.వెంకటేశ్వర్లుతో కలిసి ఆవిష్కరించారు.

కార్యక్రమంలో సంఘం ప్రెసిడెంట్ ఏ.వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ నెహ్రూ, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంబాబు, ఉపేందర్, నాగ, జాను, ఉపాధ్యాయులు కృష్ణయ్య, సంయుక్త, కళావతి, నీలిమ, రాధ, చంద్రావతి, మట్టయ్య పాల్గొన్నారు.

మునగాల ఆర్ఎంపీ అధ్యక్షుడిగా రాంబాబు

మునగాల, ఫిబ్రవరి 4 : మునగాల ఆర్ఎంపీల మండలాధ్యక్షుడిగా పులి రాంబాబు ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని ది మునగాల పబ్లిక్ స్కూల్‌లో జరిగిన తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆర్ఎంపీ, పీఎంపీ మండల కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా మురళీకృష్ణ, కోశాధికారిగా భిక్షం, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సైదిరెడ్డిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బ్రహ్మం, నర్సయ్య, లింగయ్య, నాగరాజు, వెంకటప్పచారి, సత్యనారాయణ, శ్రీరాములు, నాగరాజు, వెంకన్న, రాజు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యమా..దాడుల రాజ్యమా ?

● మాజీ ఎంపీపీ కవితకు ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి పరామర్శ



మాజీ ఎంపీపీ కవితతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

కోదాడ టౌన్, ఫిబ్రవరి 4 : ఓ మహిళ ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గంలో మహిళలపై దాడి చేయడం అంటే వారికి ఎటువంటి భద్రత ఉన్నదో అర్థం చేసుకోవచ్చని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఇటీవల కోదాడ మాజీ ఎంపీపీ కవితారెడ్డిపై దాడి జరుగడంతో ఆదివారం కోదాడ పట్టణంలో ఆమెను ఎమ్మెల్యే పరామర్శించారు. అలాగే కోదాడలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు మాధవిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ రెండు ఘటనల్లో మహిళలు అని చూడకుండా వారిపై దాడి చేయడం హేయమైన చర్యని దుయ్యబట్టారు. ఇంతవరకు పోలీస్ యంత్రాంగం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఉన్మాద దాడులను తీవ్రంగా ఖండిద్దామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలందరికీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొన్నారు.

నివాళి

నాగారం : మండల కేంద్రానికి చెందిన గుంటకండ్ల పద్మ (70) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. దశ దినకర్మకు ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట గుండగాని అంబయ్యగౌడ్, చిప్పలపల్లి సోమయ్య, రాములు, సైదులు, వెంకన్న, మల్లేశ్, ఉపేందర్ ఉన్నారు.

శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, ఫిబ్రవరి 4 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వామివారి నిత్య కల్యాణాన్ని అర్చకులు ఆదివారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు చేసి వేదమంత్రోచ్ఛరణ నడుమ పట్టు వస్త్రాలతో అలంకరించి కల్యాణ తంతు నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఈ 12న నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

నేరేడుచర్ల, ఫిబ్రవరి 4 : నేరేడుచర్ల మున్సిపాల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను ఈ నెల 12న నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపాలిటీలో మొత్తం 15 మంది కౌన్సిలర్లకుగాను 13వ వార్డు కౌన్సిలర్ చల్లా శ్రీలతారెడ్డి కౌన్సిలర్ పదవికి, వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. మిగిలిన 14 మంది కౌన్సిలర్లలో 13 మంది కౌన్సిలర్లు డిసెంబర్ నెలలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబుపై అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేశారు. దాంతో ఈ నెల 11న అవిశ్వాస సమావేశాన్ని హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేయగా జయబాబు కోర్టును ఆశ్రయించడంతో సమావేశాన్ని నిర్వహించలేకపోయారు. తిరిగి కౌన్సిలర్లు మరోకసారి జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోగా జనవరి 23న అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయడంతో 13 మంది కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతుగా ఓటు వేయడంతో చైర్మన్ జయబాబు పదవి కోల్పోయాడు. దాంతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నిక నిర్వహించాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో ఈ నెల 12న స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమావేశాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. 11వ వార్డుకు చెందిన బచ్చలకూరి ప్రకాశ్‌ను మున్సిపల్ చైర్మన్‌గా, 5వ వార్డుకు చెందిన అలక సరితను వైస్ చైర్మన్‌గా ఎన్నుకోనున్నట్లు సమాచారం.

ఐఎస్‌పీఎల్ క్రికెట్ లీగ్‌లో సర్వేశ్ మాదాసు

మఠంపల్లి, ఫిబ్రవరి 4 : బీసీసీఐ ఆమోదం పొందిన ఐఎస్‌పీఎల్ క్రికెట్ లీగ్‌లో మండలంలోని రఘునాథపాలెంకు చెందిన సర్వేశ్ మాదాసు ఫైనల్ లిస్ట్ స్థానం సంపాదించినట్లు ఆదివారం ఒక ప్రటకనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐఎస్‌పీఎల్ క్రికెట్ లీగ్‌లో జరిగిన అన్ని ట్రైయల్స్‌లో దేశంలో అన్ని రాష్ట్రాల నుంచి పాల్గొన్న 21 వేల మంది ప్లేయర్స్ ఫైనల్ లిస్ట్‌లో తనకు చోటు దక్కడం సంతోషంగా ఉన్నట్లు చెప్పారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

● బీజేపీ నాయకులు

నడిగూడెం, ఫిబ్రవరి 4 : గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని బీజేపీ మండలాధ్యక్షుడు దున్నా సతీశ్ అన్నారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలోని సాగర్ ఎడమ కాల్వ వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. వేసవి కాలం సమీపిస్తున్నందున తాగునీటి సమస్య తలెత్తకుండా చెరువులు నింపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌కే. లతీఫ్, బండారు శోభారాణి, వట్టికూటి పాపయ్య, బాలకృష్ణ, ప్రకాశ్, ప్రసాద్ పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

● తాసీల్దార్ జ్యోతి

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 4 : ఖమ్మం, వరంగల్, నల్లగొండ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం పట్టభద్రులు ఈ నెల 6 లోగా ఓటు నమోదు చేసుకోవాలని తాసీల్దార్ జ్యోతి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు నిధుల మంజూరు పట్ల హర్షం

● మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి చిత్రపటాలకు క్షీరాభిషేకం

పాలకవీడు : బెట్టెతండాలో మంత్రి ఉత్తమ్ ఫెక్లీ స్కీ క్షీరాభిషేకం చేస్తున్న జడ్పీటీసీ బుజ్జీ

కోదాడ టౌన్, ఫిబ్రవరి 4 : రెండ్లకుంటలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లకు నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శాంతి నగర్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఫ్లెక్సీలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. మంజూరైన నిధుల ద్వారా 9,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ కృష్ణకుమారి, టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మండల అధ్యక్షుడు వరప్రసాద్ పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్ ఫెక్లీ స్కీ క్షీరాభిషేకం

పాలకవీడు : మండలంలోని బెట్టెతండాలో మూసీ నదిపై లిఫ్ట్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.33.83 కోట్లు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జడ్పీటీసీ మాలోతు బుజ్జీ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫెక్లీస్‌కి క్షీరాభిషేకం నిర్వహించారు. లిఫ్ట్ ఏర్పాటుతో బెట్టెతండా, సజ్జాపురం, పాడ్యతండా గ్రామాల్లో 2,041 ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మోతీలాల్, నీమానాయక్ పాల్గొన్నారు.

దశరథ మెమోరియల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

● జిల్లా సెక్రోరియల్ అధికారి జనార్దన్

టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు నగదు, మెడల్, షీల్డ్ అందజేస్తున్న నిర్వాహకులు

సూర్యాపేట అర్బన్, ఫిబ్రవరి 4 : దశరథ మెమోరియల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని జిల్లా సెక్రోరియల్ అధికారి జనార్దన్ అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల 8, 9, 10వ తరగతుల విద్యార్థులకు హరికృష్ణ స్మారక వార్షిక ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1,116 నగదు, మెడల్, షీల్డ్‌ను బహూకరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సెక్రోరియల్ అధికారి శ్రవన్‌కుమార్, దశరథ మెమోరియల్ ఫౌండేన్ జనరల్ సెక్రటరీ కె.సురేశ్, పట్టణ ఇన్‌చార్జి లింగాల శ్రీనివాస్, పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీ సీహెచ్.రామలింగారెడ్డి పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా నియోజకవర్గం అభివృద్ధి

అర్వపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

● ఎమ్మెల్యే మందుల సామేల్

అర్వపల్లి, ఫిబ్రవరి 4 : పార్టీలకు అతీతంగా తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలే తన బలమని వాళ్లకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా గుండెలో పెట్టుకుని చూసుకుంటానని తెలిపారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులను, కార్యకర్తలను కలుపుకుని పార్టీ ప్రతిష్టను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు 1988 నుంచి పని చేస్తున్న వర్కర్లను పర్మినెంట్ చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, ఉపాధ్యక్షుడు యోగానంద చార్యులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అని రెడ్డి రాజేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు శిగ నసీర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత

తుంగతుర్తి : మండలంలోని సంఘెం గ్రామానికి చెందిన ఇరుగు ముత్తయ్య కుమార్తె ఉష కిడ్నీ సమస్యతో బాధపడుతున్నది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 2.50 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలి

● దుశ్చర్ల సత్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న దుశ్చర్ల సత్యనారాయణ

మోతె, ఫిబ్రవరి 4 : విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని జలసాధన సమితి జాతీయ అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని మామిళ్లగూడెం వేంకటేశ్వర విద్యాలయంలో నిర్వహించిన ప్రగతి వారోత్సవాల్లో ఆయన మాట్లాడారు. పాఠశాలలో ప్రతి విద్యా సంవత్సరంలో 20 మంది నవోదయ, 30 మంది సైనిక్, ఏకలవ్య సీట్లు, 200 పైగా గురుకుల సీట్లు సాధించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్‌రావు, కరెస్పాండెంట్ జానిమియా, యల్లయ్య, సయ్యాద్‌మియా, అజారుద్దీన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

● సీపీఐ నాయకులు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 4 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న దేశ వ్యాప్తంగా చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు డి.ధనుంజయనాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం నర్సయ్యగూడెంలో పార్టీ ప్రజా సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధర్నాకి ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు యల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, రావుల సత్యం, వెంకట్, వెంకన్న, అంజయ్య, సైదయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఈ 16న సూర్య దేవాలయంలో రథ సప్తమి వేడుకలు

అర్వపల్లి, ఫిబ్రవరి 4 : ఈ నెల 16న మండలంలోని తిమ్మాపురంలో గల సూర్య దేవాలయంలో రథ సప్తమి వేడుకలను నిర్వహించనున్నట్లు క్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్‌రెడ్డి ఆదివారం తెలిపారు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, అలంకరణ, భక్త బృందాలచే భజన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. సాయంత్రం ఉషా పద్మిని ఛాయా సమేత సూర్యనారాయణస్వామి వారికి కల్యాణం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

7న బీఆర్ఎస్ తుంగతుర్తి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

నాగారం : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఉప్పలయ్య

తుంగతుర్తి, ఫిబ్రవరి 4 : ఈ నెల 7న మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గ విస్తృతస్థాయి సన్నాహక సమావేశాన్ని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అధ్యక్షతన జరుగనున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరు కానున్నట్లు వెల్లడించారు. అన్ని గ్రామాల కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సమావేశాన్ని విజయవంతం చేయాలి

నాగారం : ఈ నెల 7న తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని అలాగే తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు కల్లెట్ల పల్లి ఉప్పలయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అంబయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు బాలమల్లు, అధికార ప్రతినిధి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి అంజయ్య, రామ్‌రెడ్డి, రమేశ్, కూరం వెంకన్న, మహేందర్, అశోక్, నాగుల మీరా, సుధాకర్, వేణుగోపాల్‌రెడ్డి, ప్రేమయ్య, అంజయ్య, వెంకన్న, యాదగిరి, వీరన్న, ఉపేందర్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

బొడ్రాయిబజార్ : ఆత్మీయ సమ్మేళనంలో 1979-82 ఇంటర్ హెచ్ఈసీ పూర్వ విద్యార్థులు

బొడ్రాయిబజార్, ఫిబ్రవరి 4 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1979-81 సంవత్సరంలో విద్య నభ్యసించిన హెచ్ఈసీ గ్రూప్ విద్యార్థులు ఆదివారం స్థానిక సాయి బృందావన్ బ్యాంకెట్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అప్పటి గురువులు నర్సయ్య, కృష్ణారెడ్డి, పూర్వ విద్యార్థులు బోగోజు రఘు, వెంకట్రావ్, సత్యం, లక్ష్మయ్య పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలంలోని అనంతారం ఉన్నత పాఠశాలలో 2003-04 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు బైరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భిక్షం, రాజేశ్వరీ, సురేశ్, పుర్ణాచారి, నర్సరాజు, శ్రీనివాస్ పాల్గొన్